


# రంగధామి

**ఆరువేలు ఇవ్వవలసిందేనని నిర్మొహమాటంగా తేల్చేసిన నరసింహంగారు మళ్ళీ సీతారామయ్యగారికి ఆ ఉత్తరం ఎందుకు రాసినట్టు?**

"వర వీణా మృదుపాణీ
వనరుహలోచను రాణీ"

అని గొంతెత్తి మోహన రాగంలో పాడుతున్న అందాల రాణిని చూస్తూ ఈ ప్రపంచాన్నే మర్చిపోయాడు భాస్కర్.

తనవైపు చూసీ చూడకుండా చూస్తున్న విశాలమైన కళ్ళూ, పాడుతూంటే కదులుతున్న సన్నని పెదవులూ, విశాలమైన నుదురూ, నునుపైన బుగ్గలూ, మనసుతో మాధుర్యాన్నొలికించే చిరునవ్వుల ఛాయలూ, సిల్కు పరికిణీ కట్టుకొని, జరీవోణీ వేసుకుని, జడనిండా పువ్వులు పెట్టుకుని, హార్మోణీ వాయిస్తూ, కొద్ది నెలలబట్టీ పెళ్ళి సంగీతం నేర్చుకున్న రాగిణి స్వరూపాన్ని, ఆమె పాటలోని 'వనరుహ లోచను రాణి'ని తలపింపజేశాయి భాస్కర్‌కి.

రాగిణి సంగీత విద్వాంసురాలు కాదు. అయినా పెళ్ళిచూపుల్లో, 'అమ్మాయిచేత పాట పాడించండి' అని అడుగుతూంటారు కాబట్టి స్కూల్ ఫైనల్ పాసయిన రాగిణికి నాలుగు నెలలబట్టీ హార్మోణీ చెప్పిస్తున్నారు సీతారామయ్యగారు.

ఆయన అనుకున్నట్టే పిల్లని చూడాలనివచ్చిన పెళ్ళివారితో భాస్కర్ మేనత్త, రాగిణిచేత చిన్న పాటైనా పాడించమని పట్టుబట్టింది. అంత వరకూ సిగ్గుతో ఒక వంక బాధపడుతూ, మరో వంక పెళ్ళికొడుకు ఎలాగుంటాడో ఓసారైనా పరీక్షగా చూడాలనే ఆరాటంతో వేగిపోతూ, పేరోక ప్రక్క పెళ్ళివారడిగే ప్రశ్నలతో సతమతమవుతూ, ఎప్పుడొదులుతుందా ఈ బాధ!" అనిపిస్తూ, పాట ప్రారంభించింది రాగిణి. ఎదురుగుండా కుర్చీలో కూచొని ఠీవిగా మాట్లాడుతూ, మెచ్చుకోలైన చిరునవ్వుతో తన తండ్రి అడిగే ప్రశ్నలకు జవాబు చెప్తూ, తనవైపు అప్పుడప్పుడు దొంగ చూపులు చూస్తున్న భాస్కర్ ఆమె మనసంతా ఆక్రమించుకున్నాడు. 'ఈ సంబంధం నిశ్చయమైతే ఎంత బాగుండును! అబ్బ! ఏమవుతుందో!' అని రాగిణి మనస్సు వుయ్యాలలా వూగుతూన్నా, పాట ఎలాగో పాడేసింది.

రాగిణికన్నా ఎక్కువగా బాధపడుతున్నాడు భాస్కర్. "ఎలాగైనా ఈ అమ్మాయినే చేసుకోవాలి. ఎంత అందంగావుంది!" అని అతను తనలో తను మథనపడుతున్నాడు. పిరికితనంతో మనోభావాల్ని

మామూలుగా గ్రహించిన సీతారామ
ఆయన భార్య 'ఈ పిల్లల కోర్కెలు నె
రెప్పుడో సొత్తమాకదా! ఈయూ కోడు
బావుంది. అయితే ఏంలాభం? పెద్ద
కోవాలి: కట్న కానుకలు నచ్చాలి' అని
పడుతున్నారు.

ఎటొచ్చీ నిబ్బరంగా కుట్టకాల
కూచున్నది భాస్కర్ తండ్రి నరసిం
ఆయన దృష్టిలో ఈ పెళ్ళిచూపుల తత
కుడ్డ తంతుగ. అసలు విషయం—అం
విషయం—ముందర తేల్చేస్తే, తక్కిన
వాటంతట అవే తేలిపోతాయి. పిల్ల
అయితేనేం పిల్లతండ్రి ఏమంత ఆస్తి
వాడిలా లేడు. తనడగబోయే ఆరువేలూ
అన్నది ప్రశ్న.

పెళ్ళికూతురు లోపలికి వెళ్ళిపోతూ
సారిగా భాస్కర్‌వేపు ఒక చూపు—వై
చూసి వెళ్ళిపోయింది. భాస్కర్‌కి ఆ
ప్రేమ సందేశంలా తోచింది. ఆ సందేశం
నుతో ఒక తియ్యని బాధ కలిగించింది.
వెళ్ళిపోగానే భాస్కర్‌కి వెలిగే 'మాతు
బల్బు' ఆరిపోయిన గదిలాగ కనిపించి
గదంతాను.

తనూ, తనవాళ్ళూ మెల్లిగా బయట్కొ
మను.


కఠిన శిలా ప్రతిమలు

"సాయంకాలం బండికే వెళ్ళిపోతారా బావగారూ" అంటూ సీతారామయ్యగారు కూడా వారితో, వారిని సాగనంపడానికి బయల్దేరారు.

"లఫనండీ మేమంతా వెళ్ళిపోతాం అబ్బాయి మాత్రం ఈఊళ్ళో స్నేహితు డొక డున్నాడట. అతనితో గడిపి, రేపు పొద్దున్న వస్తాడు" అని నరసింహంగారు తమ కార్యక్రమాన్ని తెలియ బర్చారు.

స్టేషనుదాకా ఏవో కబుర్లాడుతూ వెళ్ళారు. ట్రైను రావడానికి ఇంకొక గంట ఆలస్యంవుంది. ఆడవాళ్ళు వెయిటింగ్ రూములో కూర్చున్నారు. సీతారామయ్యగారూ, నరసింహంగారూ, భాస్కర్ ప్లాటుఫారంమీద తచ్చాడుతూ మాట్లాడుతున్నారు. ఇంతలో భాస్కర్ స్నేహితుడు శివరాం వచ్చి, అతన్ని తీసుకెళ్ళిపోయాడు

"బావగారి అభిప్రాయం తెలియగానే ముహూర్తం పెట్టించేస్తాను. ఎందుకంటే ఈపెళ్లే పెద్ద పిల్ల కావటంవల్ల ఇంట్లో ఆడవాళ్ళు చాలా తొందర పడుతున్నారు" అని మెల్లిగా సీతారామయ్యగారు అసలు విషయాన్ని కదిపారు.

"నా అభిప్రాయానికేముంది. కట్నం మీరెంత ఇవ్వగలరోచెప్తే వెంటనే మనం విషయం తేల్చె య్యొచ్చు" అన్నారు నరసింహంగారు.

"నేదో మధ్యతరగతి కుటుంబీకులం. కట్నాలు పెద్దగా ఇచ్చుకునే తాహతులేదు. ఎలాగో అవస్థ పడి మూడువేలు ఇచ్చుగుంటాను."

"ఎందుకులెండి అవస్థ. మరో సంబంధం చూసుకోండి" అన్నాడు కటువుగా నరసింహం గారు.

సీతారామయ్యగారు తెల్లబోయారు. ఇంత నిర్మొహమాటంగా నరసింహంగారు మాట్లాడు తారని ఆయన వూహించలేదు. అప్పటికీ తడ బడుతూ, "మీ అభిప్రాయమేంతో. . . ." అని ఆయన అనబోతుంటే,

"ఏమిటయ్యా, అభిప్రాయం? ముష్టి మూడు వేల కట్నం ఇస్తానంటావా, ఎం. ఏ. పాసయి రెండు వందల ఏభై తెచ్చుకుంటున్న మా అబ్బాయికి? పైగా పదెకరాల పొలమూ, ఇల్లూ వాడికి నా తద నంతరం చెందుతుంది. ఎనిమిది వేలిస్తాం, పదివే లిస్తాం అని అనేకమంది మా చుట్టూ తిరుగు తూంటే, మీ అమ్మాయి చదువుకున్నపిల్లకదా అని పెళ్ళిచూపులకు వచ్చాం. వచ్చినందుకు బాగానే జరిగింది" అన్నారు నరసింహంగారు.

సీతారామయ్యగారికి నెత్తిమీద పిడుగు పడ్డ ట్లయింది. తను మూడువేలకన్నా ఎక్కువ ఇవ్వలేడు. అసలా సొమ్మే అప్పుచేశాడు. అటువంటిది అంత కన్నా ఎక్కువ ఎక్కడనుంచి తేగలడు? తను చాలా ఆశగా వున్నాడు— రాగిణి అందమైనదీ, చదువు కొన్నదీ కాబట్టి మంచి సంబంధం వస్తుందని కాని తమ దృష్టిలో మంచి సంబంధమైనవన్నీ తమ అందుబాటులో లేకుండా పోతున్నాయి. అప్పుడే రెండు మూడు సంబంధాలు చూశాడు. అన్నిటి లోకీ ఈడు జోడూ కుదిరిపోయిన సంబంధం భాస్కర్‌దే అది చివరి కిలాగయింది.

ఎంత బేరమాడినా ఆరువేలకి దిగరని నర సింహంగారి మాటలవల్ల తెలుసుకొని ఇకచేసే దేమీలేక దిగాలుగా ఆయన దగ్గర సెలవు తీస్కొని సీతారామయ్యగారు ఇంటివైపు దారి తీశారు.

ఆయన వెళ్ళిపోతూంటే భాస్కర్, అతని స్నేహితుడు శివరాం, ఇద్దరూ ఎదురయ్యారు. చిరునవ్వుతో కూడిన భాస్కర్ మొహం చూస్తుంటే తన కూతురు రాగిణి జ్ఞాపకమొచ్చి మనస్సులో దిగులువేసింది అతనికి పిల్ల నచ్చినట్లు అతని చూపుల్లోనూ, మాటల్లోనూ తెలుస్తోంది. అతనే తెగించి తండ్రితో 'ఈపిల్లనే చేసుకొంటాను. కట్నం విషయం మీరేమీ పట్టుబట్టొద్దు' అని

---

భార్య-ఏమండీ! మీరెప్పుడూ పత్రిక చదువుతూకూర్చుంటే ఏం లాభం?

భర్త:-ఎంత పిచ్చిదానవు. పత్రికలో ప్రపంచ వార్త లుంటాయి.

భార్య:-నిజంగానా? అయితే మా అమ్మ ఏలాగుందో చూడండి.

దాస్యం నరసింహస్వామి (నిర్మల్)

---

చెప్తే—అంతకన్నా కావలసిందేముంది? కాని నర సింహంగారు అటువంటి స్వతంత్రతకు తావిచ్చేట్లు లేరు భాస్కర్ కూడా పితృభక్తిపరాయణుడి లాగే కన్పిస్తున్నాడు. సీతారామయ్యగారొక దీర్ఘ మైన నిట్టూర్పు విడచారు.

ఇంటికి తిరిగివచ్చిన తండ్రి మొహం చూస్తూనే రాగిణి, వ్యవహారం సానుకూలంగా పరిష్కారం కాలేదని ఊహించింది.

"లక్ష్మీకాంతం మామయ్య వచ్చాడు నాన్న గారూ" అంది రాగిణి.

ఇంతట్లో లోపల్నించి ఒక ముప్ఫైయ్యేళ్ళ యువకుడు పాంటూ, షర్టూ, కళ్ళజోడూ, బోడూ మంచి టిప్‌టాప్‌గా వున్నతను వచ్చి, "హల్లో! బావా! ఏమిటి విశేషాలు? ఏమైంది పెళ్లి సంగతి. పెళ్లి సందడి వుందా, లేదా? రాగిణి పెళ్ళికి 'బ్యూటి ఫుల్ డ్రామా' ఒకటి వేద్దామని చూస్తున్నాను. ట్రూపు సిద్ధంగావుంది ఆడియన్సు సిద్ధంగా వున్నారు. మరి నువ్వే ఆ శుభముహూర్తం పెనక్కి జరిపేస్తున్నావు. ఇప్పుడైనా తేలిందా లేదా. చెప్పు!" అని గబగబా అడిగేసి సీతారామయ్యగారిపక్కన కూర్చున్నాడు.

"ఏం చెప్పమంటావ్ బావా! ఆరువేలకి ఏమాత్రం తక్కువ పుచ్చుకునేట్టులేరు. అంతడబ్బు ఎక్కడి నుంచి తేవడం చెప్పు" అన్నారు సీతారామయ్యగారు నిరుత్సాహంగా.

"వ్హాట్! ఆరువేలా! వెంటనే పోలీసు రిపోర్టు చెయ్యలేకపోయావా? గవర్నమెంటువారు వరకట్న నిషేధచట్టం పాసు చేశారని తెలియదా?"

"బాగుంది బావా! అలా అయితే మన పిల్లకి పెళ్ళిఅయినట్లే. పరువుగా ఆడపిల్లల పెళ్లిళ్లు చేసు కునే వాళ్లెవరయినా ప్రభుత్వానికి రిపోర్టు చెయ్య గలరా? మన పిల్లల భవిష్యత్తు చూసుకుంటావా పంతాలకు పోతావా?"

"అదీ ఒక పాయింటే! అయితే యింతకూ పెళ్ళి కొడుకేమంటాడు? అసలు పిల్ల నచ్చిందా?"

"పిల్ల నచ్చినట్లే వుందయ్యా! కాని ఎం. ఏ. పాసయినా, తండ్రిమాట జవదాటే వ్యక్తిలా లేడు. చదువుకున్నవాడుకదా, ఆ మాత్రం తెగించి తండ్రితో చెప్పకూడదూ? కట్నం పుచ్చుకోవద్దని."

"నీకు అసలు విషయం తెలియదు. చదువు కున్నాడు కాబట్టే అంత చాతకానితనం అబ్బింది. ఇప్పటి చదువులు నేర్పేదేమిటి? ఎంతసేపూ ఆన్సర్లు బట్టీ పట్టి పాసవడమేకాని, వ్యక్తిత్వాన్ని, స్వతంత్రభావాల్ని పెంపొందించటానికి ఏమీ తోడ్పడ్డం లేదు. డిగ్రీలు పుచ్చుకోడానికి డ్రెస్సులు నీటుగా వేసుకువస్తారుగాని, తమ జీవిత సమభాగినిని నిర్ణ యించుకొని తలితండ్రులకు సరియైన జవాబు చెప్పగల దమ్ములేవి?—ఈ యువకులకు. చదువు లేకపోతేనే కొంత మేలు."

సీతారామయ్యగారు నవ్వారు. "నీలాంటి వాడెవడైనా కాస్త ఆ కుర్రాడికి ఈ విషయంలో స్వతంత్రంగా ప్రవర్తించమని చెప్తే బాగుణ్ను."

"చెప్తాను బావా, చెప్తాను! చెవులు గింగు రెత్తేట్లు చెబుతాను! గూబ గుయ్యిమనేట్లు చెప్తాను! చెంప ఛెళ్ళుమనేట్లు చెబుతాను! హృదయం హోరెత్తేట్టు చెబుతాను! మన సంగతి నీకు తెలు సుగా! ఎం. ఎల్. కాంత్, ది గ్రేట్ మోనోయాక్టరు ప్రియాతిప్రియమైన మేనకోడలు రాగిణి కిష్ట మైన వాడెవడైనా వున్నాడంటే, వాడి నాన్న ఆరు వేలు కట్నం కోరనీ, వాడి అమ్మ మూడువేలు లాంఛ నాలు కోరనీ, అవన్నీ కాదని తోసేసి వచ్చి, వాడు పిల్ల మెడలో పుస్తె కట్టాలిసిందే. చూస్తావుగా! అన్నట్టు రాగిణికి అబ్బాయి నచ్చాడా? ఏమే?" అని లక్ష్మీకాంత్ మేనకోడలువైపు తిరిగి అడిగాడు.

"ఫో, మామా!" అని రాగిణి లోపలికి పరి గెత్తింది. సీతారామయ్యగారూ, లక్ష్మీకాంత్ నవ్వుకున్నారు.

"రైట్. బావా! ఇప్పుడు చెప్పు. ఆ అబ్బాయి ప్రస్తుతం ఎక్కడున్నాడో, ఎలా కలుసుకోవాలో, చెప్పు?" అని అడిగాడు లక్ష్మీకాంత్

"ఆ అబ్బాయి ప్రస్తుతం మన ఊళ్ళోనే మన ప్లీడరు రాజారాంగారి అబ్బాయి శివరాంతో ఇవాళ వుంటాడు రేపు పొద్దున్న బండికి వాళ్ళ ఊరెళ్ళి పోతాడు."

లక్ష్మీకాంత్ కొంచెం ఆలోచించి, "సరే. రాజారాంగారి ఇంటివైపువెళ్తే అతను ఎలా వుంటాడో తెలుస్తుంది" అన్నాడు.

"ఇప్పుడే వెళ్ళి మాట్లాడతావా ఏమిటి?"

"అబ్బే! అలా లాభం లేదు మనం డైరెక్టుగా మాట్లాడితే 'నా స్వంత విషయాల్లో మీ జోక్యం అనవసర'మంటాడు. నేను ఎలాగో వీలు చూసుకొని మాట్లాడుతాను" అన్నాడు లక్ష్మీకాంత్.

మర్నాడు ప్రొద్దున్న తన స్నేహితుడు శివరాం దగ్గిర సెలవు దీస్కొని బండి ఎక్కిన భాస్కర్ మనస్సులో ఒక వైపు నిరుత్సాహం, మరొకవైపు రాగిణి స్వరూపం ఆక్రమించుకొన్నాయి. రాగిణిని చూసి నప్పుడే అతని మనస్సులో రాగోదయం అయింది. హృదయానికి ఎవరో చక్కిలిగింత పెట్టి, "ఆమే వోయ్ నీ రాణి" అని చెప్పినట్లయింది కాని తన తండ్రి కట్నదాహం వాళ్ళు తీర్చలేరు. వాళ్ళు మూడు వేలిస్తామన్నారనీ, తనతండ్రి ఆరువేలు అడిగారనీ తండ్రి ద్వారా తెలుసుకున్నాడు తాను. వెధవ కట్నం. ఎక్కువైతేనేం తక్కువైతేనేం మనస్సుకు నచ్చిన పిల్ల దొరికినప్పుడు ఇటువంటి విషయాలు పట్టించుకోకూడదు. కాని ఆ విషయం తను తండ్రికి గట్టిగా చెప్పలేడు ఎందుకంటే, తానేమైనాఅంటే, ఇన్నాళ్ళూ పెంచి పెద్దవాణ్ణి చేశాం ఇప్పుడు మా మాట కెదురుతిరిగి మమ్మల్నవమానిస్తావా?" అని అంటారు తను వాళ్ళమాట వినలేదనే నెపం చూపిస్తారేగాని, తన భవిష్యత్తూ, తన సుఖం గురించీ తను కలగజేసుకోవలసిన అవసరం వుందంటే వినరు పెద్దవాళ్ళతో ఏమన్నా చిక్కే!

భాస్కర్ ఆలోచిస్తూ, ఎదురుగుండావున్న సీటులో కూర్చున్న పెద్ద మనిషివైపు చూశాడు. కాషాయవస్త్రాలూ, కళ్ళజోడూ, మాసినగడ్డం, కొద్దిగా నెరసిన తలతో ఆ వ్యక్తి రైలు కిటికీ లోంచి చూస్తూ, దిగాలుగా వున్నాడు. భాస్కర్ అతనివైపు చూడగానే, అతను తెచ్చిపెట్టుకున్న నవ్వుతో, "ఏ వూరు వెళ్తున్నారు?" అని అడిగాడు ఇంగ్లీషులో.

"బెజవాడ వెళ్తున్నాను మీ రెక్కడికి వెళ్తున్నారు?" అని భాస్కర్ అడిగాడు.

"ఎక్కడికి వెళ్తున్నానో నాకే తెలియదు!" అన్నాడా వ్యక్తి విరక్తిగా, దిగాలుగా, భాస్కర్‌కి జాలి వేసేట్టు

"అదేమిటండీ. ఏదైనా విచారంతో వున్నారా? ఆపదలో వున్నారా?" అని అడిగాడు భాస్కర్ ఆ వింత వ్యక్తిని చూసి.

"అటువంటిదేమీ లేదండీ. మనశ్శాంతిలేక కొన్నాళ్ళు అలా తిరిగివద్దామని వుంది. ఎక్కడైనా అది లభిస్తే తిరిగి రావాలని కూడా లేదు" అన్నాడాయన.

భాస్కర్‌కి ఆ వింత వ్యక్తి గురించి తెలుసుకోవాలనిపించింది వయస్సేమంత ఎక్కువున్నట్లు లేదు అతనికి అయినా అతని మొహంలో ఏదో చిరాకు కన్పిస్తోంది బహుశా ముప్పై అయిదేళ్ళుండచ్చు. తనే అతని విషయం కదుపుదామని ప్రారంభించాడు. "ఈ కాషాయబట్టలు చూసి మీరు ఏదైనా మఠానికి చెందినవారేమో నను కున్నా."

"ఇంచుమించు నా పరిస్థితి అలాగేవుంది ఈ బట్టలు వేసుకోవడం సాధుత్వాన్ని స్వీకరించడం కోసమే సంసారాన్ని పూర్తిగా త్యజించి సన్యాసి నవ్వాలనేవుంది. కాని నా భార్య అందుకు వప్పుకోదు అందుకని మన్నసన్యాసమేగాని, అసలు సన్యాసిని కాలేకపోతున్నాను."

---

ఉరిశిక్ష పడిన గజదొంగతో

అధికారి:-ఒరే! ప్రాణాలు తప్ప ఏమైనా కోరుకో నెరవేరుస్తాం.

గజదొంగ:-సార్! 12 సినిమాలు సంవత్సరాని కొకటి చూడాలని ఉందండి.

ఆనం శేషారెడ్డి, (కోవూరు)

---

"మీ భార్యవుండగా మీకు సన్యాసమెందుకు?"

"ఏం చెప్పమంటారు? సంసారం సాగరం దుఃఖమ్" అన్నారు. నేను అనునిత్యం, ప్రతి క్షణమూ అది పరమసత్యం అని అనుకొంటూ వుంటాను. భార్యా భర్తల అనుకూలతలేని సంసారం కన్నా నరకం మేలు"

"అంటే, పాపం, మీ భార్య . . ."

"ఆమే నా ఈ వైరాగ్యస్థితికి కారణం. నాదొక విషాదగాథ. అసలు నా భార్యను పెళ్లిచేసుకొనేముందే జీవితమంటే సగం విరక్తి పుట్టింది. పెళ్ళయిన దగ్గర్నుంచీ ఆ సగంకూడా పూర్తయింది. నాకు డబ్బుకు లోటులేదు. ఇళ్ళూ, వాకిళ్ళూ, నౌకర్లూ, కారూ అన్నీ వున్నాయి. కాని డబ్బువల్ల మనిషికేమాత్రం సుఖం లేదు."

"ఎందువేతనంటారూ?"

"మనిషికి అనుకున్నది లభించకపోయిన తరువాతా, లభించిన దానివల్ల సౌఖ్యంలేకపోయినప్పుడూ, డబ్బేంచేస్తుంది చెప్పండి?"

భాస్కర్‌కి ఆ వ్యక్తి భగ్నప్రేమికుడై వుండ వచ్చునని తోచింది. తన పరిస్థితి కూడా భగ్న ప్రేమ అయ్యేటట్లుంది. రాగిణియందు తనకు కలిగిన మోహం, ప్రేమా మరెవరియందూ కలగదు. తనకు రాగిణి దక్కుతుందనే నమ్మకంలేదు అయినా ఎదుటి వ్యక్తికథనిటో తెలుసుకోవాలని "అసలు మీ కటువంటిపరిస్థితి ఎలా వచ్చింది?" అని అడిగాడు

ఆ వ్యక్తి భాస్కర్‌వేపు చూసి, ఒక నిముషం ఆలోచించాడు. మనస్సులోవున్న విషయం చెప్దామా వద్దా అని తటపటాయిస్తున్నట్లూ, చివరికి చెప్పడానికి నిశ్చయించినట్లూ కనిపించాడు.

"నేనూ, రాధా చిన్నప్పటినుంచి కలిసి మెలిసి పెరగలేదు ఒకరికోసం ఒకరం చాలాకాలం బాధ పడలేదు అసలు పెళ్ళిచూపులకై వెళ్ళేవరకూ రాధ అనే అమ్మాయి ఈ ప్రపంచంలో వుందనే తెలియదు. చంద్రుడూ, వెన్నెలా, అందమైన పువ్వులూ, చక్కని సాహిత్యం, ఇవి వున్నట్లే, అందమైన స్త్రీలూ వుండొచ్చు సృష్టిలో అనుకొనే వాణ్ణి. కాని అందమైన వాటన్నిటికి మల్లేనే అవి అందరికీ అందుబాటులో వుండవనుకునేవాణ్ణి. రాధని చూడగానే నా జీవితాకాశంలో చంద్రు డుదయించాడనీ, అమృతహస్తాలతో వెన్నెలలు కురిపిస్తాడనీ అనుకున్నాను కొద్ది క్షణాలలో నా మనస్సును పూర్తిగా ఆక్రమించింది రాధ. ఆమెది ఉత్త సౌందర్యంకాదు ఆ అందానికి వెనకాల ఒక మంచితనం, గాంభీర్యం, చూపులో నెమ్మదీ ఇలాంటివెన్నో వున్నాయి."

"కొద్ది క్షణాల అవలోకనతో ఇన్ని విషయాలు ఎలా కనిపెట్టగలరంటావేమో? అసలు జీవితం అంటే ఏమిటి? అందులో మనకి నిజాన్ని తెల్పి జీవింపచేసేవి కొద్దిక్షణాలు కావూ? తక్కిందంతా ఆరాటమే! ఆ కొద్ది అమరక్షణాలకోసం ఆశతో, ఆరాటంతో, ఆవేదనతో జీవిస్తాంటామే! మనిషి భవిష్యత్తు నిర్ణయించేవి కొద్దిక్షణాలే!"

"రాధను పెళ్ళి చేసుకోవాలని నిశ్చయించాను. ఆ తరువాత నాకు తెలిసింది ఆ అమ్మాయి కూడా నన్ను ప్రేమించిందట. నేను నా తలితండ్రులతో చెప్పేశాను—ఆ అమ్మాయినితప్ప మరెవరినీ చేసుకోనని. నా అంగీకారం తెలియబర్చి, నేను మద్రాసు నా బి యల్. చదువుకు వెళ్ళిపోయాను. వెళ్ళినా రాధే నా మనస్సులో మధులూరించేది ఇక కొద్ది రోజులలో ఆమె నా అర్ధాంగి కాబోతోందికదా, ఆమెతో స్వర్గసౌఖ్యాలనుభవించాలని కలలుకంటూ వుండేవాణ్ణి. ఇంతలో నెలరోజుల తరువాత మా నాన్నగారు, తను అడిగిన కట్నం రాధ తండ్రి ఇవ్వలేడని అందుకని వేరొక సంబంధం నిశ్చయించేస్తున్నారనీ, నన్ను పిల్లని చూసుకోడానికి రమ్మనీ వ్రాశారు. నా ఆశలన్నీ నిరాశలయ్యాయి."

# కట్నబాధితులు

"నేను చాలా విచారించాను. నా దురదృష్టానికి నన్ను నేనే నిందించుకున్నాను మా నాన్నగారినీ, అమ్మనూ బ్రతిమాలుకున్నైనా ఒప్పిద్దామని మాఊరు వెళ్ళాను. మెల్లిగా వాళ్ళకి చెప్పిచూశాను. మా నాన్నగారు కట్నం విషయంలో గట్టి పట్టు పట్టారు. చివరకి నాకు కోపంవచ్చి, నేను పెళ్ళే చేసుకోనన్నాను. ఎన్నో విధాల నాకు నచ్చచెప్పి, ఇంకో సంబంధం చేసుకోడానికి ఒప్పించారు. ఆనాడు పెద్దలమాట వినడం నా ధర్మం అనుకొన్నాను. ఈనాడు దానికి విచారిస్తున్నాను"

"నేను ఇంకో సంబంధానికి ఇష్టపడిన కొద్ది రోజులలో నాకొక ఘోర వార్త తెలిసింది. రాధ ఆత్మహత్య చేసుకుంది" అని ఆగాడావ్యక్తి.

భాస్కర్ ఉలిక్కిపడ్డాడు. ఆ వ్యక్తి అంత వరకూ చెప్పిన కథతోనే కొంత అతని మనస్సులో కలవరం ప్రారంభమైంది. చివరి మాటతో అతని మనస్సు పూర్తిగా పాడైంది ఎదుటి వ్యక్తి కన్నీరు కారుస్తున్నాడు

"రాధ నాకోసం బలవన్మరణం పొందింది. ఆమె ఎంత బాధపడిందో! తలితండ్రుల నెదురించి, కట్నాల విషయంలో వాళ్ళకి తగిన బుద్ధి చెప్పనందుకు విధి విధించిన మొదటి శిక్ష, నాకు, రాధ ఆత్మహత్యాపాపం! తరువాత పదివేలు కట్నమిచ్చి నన్ను తన భర్తను చేసుకున్న నా భార్య—నా జీవితాంతం నాకు తీరని శిక్ష!"

"అయ్యో! పాపం!" అన్నాడు భాస్కర్.

"అనుక్షణం ఆమె తన తండ్రి కట్నమిచ్చి నన్ను కొనుకున్నాడని జ్ఞాపకం చేస్తూంటుంది. భార్యగా తన హక్కులకు ఏమాత్రం భంగం వాటిల్లడానికీ ఆమె ఒప్పుకోదు."

భాస్కర్ మనస్సులో, "బాబోయ్!" అనుకున్నాడు.

"అనురాగం, ఆప్యాయతా, అభిమానం అనేవి మా దాంపత్యంలో శూన్యం. మేము తనకు సరియైన బంగారం పెట్టలేదనీ, పెట్టుపోతలలో తమ పుట్టింటికి మేము సాటి రామనీ దెప్పి పొడుస్తుంది"

భాస్కర్‌కి ఇక వినే ఓపిక లేకపోయింది. ఏదో స్టేషన్‌లో బండి ఆగుతే, వెళ్ళి కాఫీ త్రాగొచ్చాడు అతను తిరిగి వచ్చేటప్పటికి ఆ వ్యక్తి సామాను సర్దుకుంటున్నాడు. భాస్కర్ అడగ్గా, వచ్చే స్టేషనులో తను దిగబోతున్నట్లు చెప్పాడు. రైలు బాగా వేగం అందుకుంది భాస్కర్ ఆ వ్యక్తి గురించీ, అతని జీవితం గురించీ ఆలోచిస్తున్నాడు

"అయితే ఇదంతా విధేనంటారా?" అని అడిగాడు భాస్కర్.

"విధి ఎంతమాత్రంకాదు. మనం పెద్దవాళ్ళని ఎలా గౌరవించాలో తెలుసుకోకపోవడమే కారణం. వాళ్ళు మన సుఖం గురించి ఎక్కువ ఆలోచించరు. ఎంతసేపూ తమ గౌరవం గురించి ఆలోచిస్తారు వివాహానికి ఈ ఒక్క విషయంలోనూ—అంటే మన వివాహ విషయంలో—వారి మాట తోసేసినంతమాత్రాన వారి నగౌరవించినట్లు కానేకాదు. అయినా ఆ స్వల్పవిషయంలో మనం మొహమాట పడిపోయి, జీవితాంతం కష్టాన్ని కొనితెచ్చుకుంటాం" అని ఆ వ్యక్తి ఊరుకున్నాడు

భాస్కర్ బుర్రలో అనేక ఆలోచనలు దొర్లిపోతున్నాయి. రాగిణి సంబంధం కూడా ఇలాగే తప్పిపోయేటట్లుంది. తను తండ్రి దగ్గర అనవసర మొహమాటానికిపోయి, రాగిణినే చేసుకుంటానని గట్టిగా చెప్పలేకపోయాడు. రాగిణి కూడా ఒకవేళ తనమీద ఆశ పెట్టుకొనివుంటే?—ఎదుటి వ్యక్తి కథలో రాధలాగ చేస్తే?—భాస్కర్‌కి మరి తోచలేదు వెంటనే తగిన ప్రతిక్రియ చెయ్యాలి! తండ్రి దగ్గర తను అంత చాతకానితనం చూపిస్తే లాభం లేదు!

తరువాత స్టేషనులో ఆ వ్యక్తి దిగిపోతూంటే భాస్కర్, "మీరు మీ కథ చెప్పి నాకు కళ్ళు తెరచి మహోపకారం చేశారు" అన్నాడు

"మీరలా అనుకొన్నందుకు నాకు సంతోషంగా వుంది" అని ఆ వ్యక్తి భాస్కర్ దగ్గర సెలవు తీసుకొన్నాడు

కొద్దిరోజుల తరువాత నరసింహంగారివద్ద నుంచి సీతారామయ్యగారికి వెంటనే ముహూర్తం నిర్ణయం చెయ్యమనీ, కట్నకానుకల ప్రసక్తి వద్దనీ వచ్చిన ఉత్తరంచూసి ఇంటిల్లిపాదీ ఆశ్చర్యపోయారు. సీతారామయ్యగారు ఏమాత్రం ఆలస్యం చెయ్యకుండా భాస్కర్, రాగిణుల వివాహం జరిపించేశారు.

శోభనంనాడు రాగిణి, భాస్కర్ తనతో ఏం మాట్లాడుతాడా? అని ఆతృతగా ఎదురు చూస్తున్న సమయంలో భాస్కర్ "చూడూ! ఆ ఎర్రగా, పొడుగ్గా, పంచె, లాల్చీ వేసుకు హడావిడిగా తిరుగుతున్నాయన ఎవరు?" అని అడిగాడు.

రాగిణి కొంచెం ఆలోచించి, "ఓ! ఆయనా! మా లక్ష్మీకాంత్ మామయ్య! ఏం?" అంది.

"అబ్బే! ఏంలేదు. ఆయన గొంతుకా, వాలకం చూస్తుంటే రైల్లో నేను చూసిన వ్యక్తి జ్ఞాపకం వచ్చాడులే"

రాగిణి నవ్వుతూ, "మీకు తన విషాద జీవితం గురించి చెప్పినాయనా?" అంది.

"ఆ! ఆ! అవును. నీకెలా తెలుసు" అన్నాడు భాస్కర్

"నాకేం తెలియదు. మా మామయ్య పెద్ద మోసో ఏక్టరులెండి. మన పెళ్ళికి ఒక పెద్ద డ్రామా వేద్దామనుకున్నాడు. మీరు బొత్తిగా వ్యవధిలేకుండా."

"అది సరేలే! అసలు విషయం చెప్పు అయితే రైల్లో నాక్కనిపించింది మీ మామయ్యేనా?"

"ఏమో, నాకేం తెలుసూ? ఆయన్నే అడగండి" అంది రాగిణి అమాయకంగా "అమ్మ దొంగా! నీకూ మేనమామ పోలిక వచ్చిందే!" అన్నాడు భాస్కర్

★


## నాకాస్

నేటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడనవసరంలేదు. ఈ వ్యాధి నిర్మూలనకు గాను 30 సం॥ల పరిశోధనా ఫలితముగా లభ్యపరచుకొనబడి, పరమహంస క్రియలగు మూలికలతో తయారైన ఆయుర్వేదౌషధం. ఎంత మొండి వ్యాధికైనను తక్షణమే బాధ నివారింపజేయుటయే గాక కొంతకాలము సేవించిన తిరిగి రానీయదు.

8 ఔ॥ రు 3-75 పోస్టేజి ప్రత్యేకం.

ఇండియన్ మెడిసన్ హౌస్, విజయవాడ-2.

## RATNAM'S N-OIL

అంగనరములు బలహీనత చెంది. చిన్ననాటి దురభ్యాసముల వల్ల తిరిగి యథాప్రకారం అయి పూర్ణ సౌఖ్యమనుభవింతురు 50 సం॥ ప్రఖ్యాతి కలది. 1 సీసా రూ 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇంగ్లీషు స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు

డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904) మూలక పేటబిల్డింగ్స్, అజంపూరా గేట్ వద్ద, హైదరాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)

